# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY | 9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 348 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 1 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 348 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 1 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## కొండచరియలు విరిగిపడి

# నలుగురి మృతి...

### రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు

విజయవాడలో భారీ వర్షాలు

మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి

తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**విజయవాడలోని మొగల్రాజ పురంలో కొండచరి యలు విరిగిపడిన ఘటన లో మేఘన, లాలు, బోలెం లక్ష్మి, అన్నపూర్ణ అనే వ్యక్తులు మరణిం చారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. విజయవాడలో గత రెండ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా యి. దాంతో మొగల్రా జపురం సున్నపుబట్టి సెంటర్ లో ఈ ఉదయం కొండచరియలు విరి గి ఇళ్లపై పడ్డాయి. కాగా, సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు అధికా రులతో మాట్లాడా రు. కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలిం చడంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారు లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## పార్టీ మారిన వాళ్లు ఏమయ్యారో కళ్లారా చూశాం



- వైసీపీకి గుడ్ బై చెబుతున్న నేతలు
- ఎమ్మెల్సీలు పార్టీకే కాకుండా, పదవికి కూడా రాజీనామా చేస్తున్న వైనం
- వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో ఓసారి ఆలోచించుకోవాలన్న రోజా
- పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన వాళ్లను ఎవరూ గౌరవించరని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీకి రాజీనామా చేస్తున్న వారి సంఖ్య గత కొన్ని రోజులుగా పెరుగుతోంది. ఎమ్మెల్సీలు సైతం పార్టీకి, పదవికి రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. దీనిపై మాజీ మంత్రి రోజా స్పందించారు.

పార్టీ నుంచి వెళ్లిపోవడం ఇదేమీ కొత్త కాదని, 2014 నుంచి 2019 వరకు విపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నుంచి కొందరు వెళ్లిపోయారని వెల్లడించారు. పార్టీ మారిన వాళ్లు ఏమయ్యారో కూడా కళ్లారా చూశామని అన్నారు. "పార్టీ సిద్ధాంతాలు నచ్చి ప్రజలతో ఎన్నుకోబడిన వాళ్లు, పార్టీ ద్వారా నియమించబడిన వాళు తాము ఎందుకు వెళ్లిపోతున్నామన్నది ఒకసారి ఆలోచించుకోవాలి. దీని వల్ల జగనన్నకు, వైసీపీకి ఎలాంటి నష్టం ఉండదు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన వాళ్లను ఎవరూ గౌరవించరు, క్షమించరు" అని రోజా స్పష్టం చేశారు.

## నా జోలికొస్తే ఏ సీఎంనూ వదల.. జైల్లో వేయిస్తా



**పెన్ పవర్ డెస్క్:**సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిది నెలల పాలనలో ఒక్క కొత్త కంపెనీని తీసుకురాలే..ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్. రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హంగామా చేస్తున్నారని విమర్శించారు. తన జోలికొస్తే రేవంత్ రెడ్డి, చంద్రబాబును జైల్లో వేయిస్తానని అన్నారు. ఓటుకు నోటు కేసులో ఒక్క కేసు వేస్తే ఇద్దరు జైల్లో ఉంటారని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద హైకోర్టులో పిల్ వేశానన్నారు కేఏపాల్. సంతలో

వివరాలు 2లో..

## అమెరికాలో పర్యటించనున్న రాహుల్ గాంధీ



**పెన్ పవర్ డెస్క్:**లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో అమెరికాలో పర్యటించనున్నారు. అక్కడ భారతీయ ప్రవాసులు, విద్యార్థులు, చట్టసభ సభ్యులతో సమావేశం కానున్నారు. ఈ పర్యటనను ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ సామ్ పిట్రోడా ధ్రువీకరించారు. రాహుల లోక్‌సభలో ప్రతిపక్ష నేత (ఎల్ఓపి) అయిన తర్వాత విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి.రాహుల్ గాంధీ రాబోయే పర్యటన గురించి సామ్ పిట్రోడా పలు వివరాలను పంచుకున్నారు. సెప్టెంబర్ 8న టెక్సాస్‌లోని డల్లాస్‌లో.. 9, 10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటించనున్నట్లు పిట్రోడా తెలిపారు. ప్రవాస భారతీయులు, ఎన్ఆర్ఐ సోదరసోదరీమణులు, వ్యాపారవేత్తలు, టెక్నోక్రాట్లు, విద్యావేత్తలు, పాత్రికేయులు, థింక్ ట్యాంక్‌ల ప్రతినిధులతో

వివరాలు 2లో..

## జగన్ బాటలోనే చంద్రబాబు

- వైద్య, విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పేరును తొలగించడంపై షర్మిల ఫైర్
- ఆనాడు మాజీ సీఎం జగన్ ఇదే పనిచేసి పెద్ద తప్పు చేశాడంటూ ట్వీట్
- ఇది పక్కా ప్రతీకార చర్య అంటూ ఆగ్రహం
- ఎన్టీఆర్, వైఎస్ఆర్ ఇద్దరు కూడా ఉమ్మడి ఏపీ అభివృద్ధికి పాటుపడ్డారని వెల్లడి
- వారికి నీచ రాజకీయాలను ఆపాదించడం సమంజసం కాదని హితవు



**పెన్ పవర్ డెస్క్:**వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే... ప్రస్తుత ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడుకూడా అదే బాటలో నడుస్తున్నారు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూటమి ప్రభుత్వం తీరును ఆమె తప్పుబట్టారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలకు, ఆసుపత్రులకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజ శేఖర్ రెడ్డి పేరు తొలగించడాన్ని ప్రతీ కార చర్యగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ అయినా, వైఎస్ఆర్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లేనని, పాలనలో తమదైన

వివరాలు 2లో..

## మహిళల భద్రత కోసం కఠిన చట్టాలున్నాయి..

**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీలో జరిగిన న్యాయ సదస్సులో పాల్గొన్న మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొం దని అన్నారు. దేశంలో మహిళ ల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయని, 2019 లోనే ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

వివరాలు 2లో..



## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన నారా లోకేశ్
- అలర్ట్ మెసేజ్ లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్న లోకేశ్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో బయటకు రాకపోవడమే మంచిదని సూచన

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు మంత్రి నారా లోకేశ్ పలు సూచనలు చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలని ఆయన హెచ్చరించారు.

వివరాలు 2లో..



## జగన్ నన్ను రాజ్యసభకు పంపించారు... తప్పుడు ప్రచారం బాధ కలిగిస్తోంది



- వైసీపీని వీడుతున్నానన్న ప్రచారంలో నిజం లేదన్న బాబూరావు
- తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారం బాధను కలిగిస్తోందని వ్యాఖ్య
- నీతి, నిజాయతీ కలిగిన వ్యక్తిత్వం తనదన్న బాబురావు

వివరాలు 2లో..

## భారీ వర్షాలు... స్కూళ్లకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం

- వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచన
- వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్న సీఎస్




**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఆయా జిల్లాల్లో సెలవులపై కలెక్టర్లదే నిర్ణయమని తెలంగాణ సీఎస్ శాంతికుమారి తెలిపారు. శనివారం వర్షాలపై జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం

వివరాలు 2లో..

## ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకుని భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- బంగాళాఖాతంలో వాయుగుండం
- ఏపీలో విస్తారంగా వర్షాలు
- ఓర్వకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం రద్దు
- అమరావతి నుంచి ఉన్నతాధికారులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ అర్ధరాత్రి కళింగపట్నం వద్ద తీరాన్ని దాటనుంది. వాయుగుండం ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి, కృష్ణా, తమ్మిలేరు, గోస్తనీ, ఏలేరు, వంశధార, శబరి, వరాహ, శారద, సువర్ణముఖి నదుల్లో వరద ఉద్ధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో లోతట్టు

వివరాలు 2లో..

# సంపాదకీయం

## సినిమాలపై రాజకీయాలా

నటి కంగనా రనౌత్ ఉన్నచోటుకు వివాదాలు వస్తాయో లేక వివాదాలను వెతుకుంటూ కంగనా వెళ్తారో కానీ.. కంగనా, కాంట్రవర్శీలు ఎప్పుడూ కలిసే ఉంటాయి. తాజాగా ఆమె స్వీయదర్శకత్వంలో నటించిన ఎమర్జెన్సీ మూవీ..వివాదాలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వివాదాలతో సహవాసం చేసే కంగనా.. ఎమర్జెన్సీ మూవీతో మారోసారి కంట్రావర్సీకి కేరాఫ్‌గా మారారు. ఈ మూవీని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని ఓ వర్గం హెచ్చరిస్తుంటే.. కంగనా మాత్రం తగ్గేదే లేదంటూ కౌంటర్ ఇస్తున్నారు. మరోవైపు తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో "ఎమర్జెన్సీ" మూవీని బ్యాన్ చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా "ఎమర్జెన్సీ" మూవీని తెరకెక్కించారు. ఇందులో కంగనా రనౌత్ కథానాయిక. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 6న మూవీని విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ చిత్రంలో తమని తప్పుగా చూపించారని సిక్కులు ఆరోపిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్‌పై బ్యాన్ విధించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు సినిమాను రిలీజ్ చేస్తే చంపేస్తామంటూ కంగనకు బెదిరింపులు కూడా వస్తున్నాయి. అయితే ఎన్ని ఆరోపణలు ఎదురైనా.. బెదిరింపులు వచ్చినా భయపడే ప్రసక్తే లేదంటున్నారు కంగనా. ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికి బాలీవుడ్ నుంచి తనకు మద్దతు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కంగనా. బాలీవుడ్‌లో టాలెంట్ ఉన్నవారికి ఎలాంటి గుర్తింపు లభించదని, ఇదొక నిస్సాహాయ ప్రదేశమని సంచలన వ్యాఖ్యలు చేశారు. కంగనా తెరకెక్కించిన ఎమర్జెన్సీ చిత్రాన్ని.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇందిరాగాంధీ కుటుంబాన్ని ప్రజలకు దూరం చేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్‌ను నేరుగా ఎదుర్కోలేక కంగనా రూపంలో బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపిస్తున్నారు హస్తం పార్టీ నేతలు.కెరీర్ ఆరంభంలో ఆఫర్స్ లేక తాను తీవ్ర ఇబ్బందులు పడ్డానని, ఓ దశలో విదేశాలకు కూడా వెళ్లిపోవాలనుకున్నానంటూ కామెంట్స్ చేశారు. అలాగే తన సినిమాకు ఇంకా సెన్సార్ సర్టిఫికేట్ రాకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు కంగనా. తన సినిమా కోసం ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధమేనని..అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ప్రకటించారు.యాక్టర్ నుండి పొలిటిషియన్‌గా మారిన కంగనాకు వివాదాలు కొత్త కాదు. బంగ్లాదేశ్ ఆందోళకారులతో రైతులను కంగనా పోల్చడంపై ఇటీవల దుమారం చెలరేగింది. గతంలో కూడా సాగు చట్టాలను వ్యతిరేకించిన వాళ్లను, ఉగ్రవాదులతో పోల్చారు కంగనా. రైతుల నిరసనల వెనుక విదేశీ కుట్ర ఉందంటూ ఆరోపించారు. ప్రభాస్ ఏక్ నిరంజన్ తో మనకు పరిచయమైనా పూర్తిగా హిందీ సినిమాలకే పరిమితమైన కంగనా రౌనత్ క్రిష్ దర్శకత్వం వహించిన మణికర్ణికతో మనకు మరింత దగ్గరయ్యింది. ఫైర్ బ్రాండ్ గా పేరున్న ఈ ఉంగరాల జుత్తు అమ్మాయి స్వంతంగా డైరెక్ట్ చేసిన మూవీ ఎమర్జెన్సీ. సెప్టెంబర్ 6 విడుదల కావాల్సిన ఈ చిత్రానికి వివాదాలు చుట్టుముట్టాయి. ఇందిరాగాంధీ 1975 నుంచి 1977 వరకు విధించిన అత్యయిక పరిస్థితి దేశంలో తీవ్ర అలజడికి దారి తీసింది. పౌర హక్కులను అడ్డుకునే చట్టం కావడంతో పాటు ఎన్నికలను సైతం నిలిపేసే వ్యవస్థను తేవడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.ఎమర్జెన్సీ నడిచిన 21 నెలల పాటు ఎదురుకున్న ఆనాటి స్థితిగతులను కళ్ళకు కట్టినట్టు చూపాలనే ఉద్దేశంతో కంగన రౌనత్ దాన్ని అదే టైటిల్ తో తెరకెక్కించింది. అప్పట్లో పలు వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఇందిరాగాంధీ కొడుకు సంజయ్ గాంధీ గురించి కూడా ఇందులో కీలక ప్రస్తావన ఉందట. సదరు నటుడికి బెదిరింపు కాల్స్ వచ్చాయి. సహజంగానే కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ సినిమా పట్ల తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. పలు మైనారిటీ వర్గాలతో పాటు పంజాబ్ కు చెందిన కుల సంఘాలు ఎమర్జెన్సీని నిషేదించాలని అర్జీలు పెట్టుకున్నాయి. సెన్సార్ బోర్డు సైతం ఇందులో సున్నితత్వాన్ని గుర్తించింది.గతంలో ఇదే తరహాలో ఇందూ సర్కార్ అనే మూవీ వచ్చింది. కానీ స్టార్ క్యాస్టింగ్ లేకపోవడంతో పాటు తీసిన విధానం ఆసక్తికరంగా లేకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. అందుకే ఎక్కువ కాంట్రావర్సికి చోటు దక్కలేదు. కానీ ఇప్పుడు కంగనా రౌనత్ లాంటి పేరున్న ఆర్టిస్ట్ తీయడంతో ఎక్కడ లేని ప్రచారం వచ్చేసింది. అధికారంలో ఉన్నది బిజెపి ప్రభుత్వం కాబట్టి క్లియరెన్స్ వస్తుందనే కామెంట్ల నేపథ్యంలో ఒకవేళ వివాదం కోర్టు మెట్లు ఎక్కితే ఎలాంటి తీర్పు వస్తుందో చూడాలి. మోక్షం దక్కించుకుని బయటికి వచ్చాక నిజంగా ఊహించినట్టు వివాదాస్పద అంశాలు ఉంటే మాత్రం కంగనాకు ఇబ్బందే.కేంద్ర తీసుకున్న చర్యల వల్లే పరిస్థితి అదుపులో ఉందని, లేకుంటే దేశంలో బంగ్లాదేశ్ తరహా పరిస్థితికి దారి తీసేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు కంగనా.కంగనా వ్యాఖ్యలతో భగ్గుమన్నారు కాంగ్రెస్ నేతలు. రైతులను ఉగ్రవాదులతో పోల్చిన కంగనాను, బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీంతో రంగంలోకి దిగిన బీజేపీ హైకమాండ్.. కంగనా వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని వివరణ ఇచ్చింది. రైతులపై కంగనా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ, భవిష్యత్‌లో ఇలాంటి కామెంట్స్ చేయవద్దని హెచ్చరించింది. ఆ వివాదం సద్దుమణిగిందో లేదో, ఎమర్జెన్సీ మూవీతో మరోసారి కాంట్రవర్సీలో చిక్కుకున్నారు నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్.ఎట్టి పరిస్థితుల్లోనూ సినిమాను రిలీజ్ చేసి తీరుతానని, ఎవరు అడ్డుకుంటారో చూస్తానంటూ కౌంటర్ ఇస్తున్నారు.

# ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకుని భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

ప్రాంతాలకు వరద నీరు చేరే అవకాశం ఉన్నట్టు భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది.

బ్యారేజీలు, రిజర్వాయర్ల నుంచి అధికారులు నీటిని విడుదల చేయనున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకున్నారు. ఓర్వకల్లులో ఆయన ఇవాళ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. వర్షాల కారణంగా చంద్రబాబు అమరావతి నుంచి సమీక్ష చేపట్టారు. దాంతో ఓర్వకల్లులో సీఎం పాల్గొనే పింఛన్ల పంపిణీ కార్యక్రమం రద్దు చేశారు.

కాగా, ఏపీలో భారీ వర్షాల నేపథ్యంలో, పలు శాఖల అధికారులతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ చేపట్టారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సమీక్షకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఏపీలో మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని

సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండడం వల్ల ప్రజల ఇబ్బందులు తగ్గించవచ్చని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ చెరువుల పరిస్థితిని పరిశీలించాలని పేర్కొన్నారు.

వర్షాల కారణంగా పట్టణాల్లో రోడ్లపైకి నేరు చేరి ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడుతున్నాయని, పరిస్థితులకు అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. వర్షాల కారణంగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని... ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దని అధికార యంత్రాంగానికి స్పష్టం చేశారు. భారీ వర్షాలపై ప్రజలకు ఫోన్ల ద్వారా అలర్ట్ సందేశాలు పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆదుకుంటుందన్న భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని సూచించారు.

ముఖ్యంగా, తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా చూడడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలుషిత ఆహారం ఘటన చోటుచేసుకుందని, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. కలుషిత ఆహారం ఘటనకు గల కారణాలపై విచారణ జరపాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థంగా పనిచేయాలని నిర్దేశించారు. జ్వరాల బారిన పడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలని తెలిపారు.

# మహిళల భద్రత కోసం కఠిన చట్టాలున్నాయి..

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిందని అన్నారు మోడీ. జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని,జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారని స్పష్టం చేశారు.న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రధాని మోడీ.

మహిళా అత్యాచార ఘటనల్లో వీలైనంత త్వరగా న్యాయం జరగాలని, సుప్రీంకోర్టు 75 ఏళ్ల ప్రయాణం, భారత ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ పై ప్రతి ఒక్కరికి నమ్మకం ఉందని అన్నారు.సుప్రీంకోర్టు పై కానీ, న్యాయవ్యవస్థపై గాని అవిశ్వాసంగా

మాట్లాడలేదని అన్నారు. మన దేశంలో న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలుస్తుందని, గత పదేళ్లలో కోర్టుల మోడరనైజేషన్ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.రెండు రోజులపాటు జరిగే న్యాయ సదస్సులో చాలా కీలకమైనటువంటి చర్చ జరగనుందని అన్నారు ప్రధాని మోడీ.

# జగన్ బాటలోనే చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ముద్ర వేశారని షర్మిల గుర్తు చేశారు. వారిని రాజకీయాలకు అతీతంగానే చూడాలి తప్పితే... నీచ రాజకీయాలు ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.వైఎస్ఆర్ తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంటు, పెన్షన్లు ఇలా ప్రతీ పథకం దేశానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఆయన ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని స్పష్టం చేశారు. తెలుగు వారి గుండెల్లో వైఎస్ఆర్ స్థానం ఇప్పటికీ పదిలంగా ఉందని... వైసీపీ మీద ఉన్న కోపాన్ని ఆయన మీద రుద్దడం సరికాదని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైసీపీలో వైఎస్ఆర్ లేడని, అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయిరెడ్డి పార్టీనే అని షర్మిల విమర్శించారు.

# అమెరికాలో పర్యటించనున్న రాహుల్ గాంధీ

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ఎంపీ సమావేశం కానున్నారని పిట్రోడా వెల్లడించారు. రాహుల్ గాంధీ చివరిసరి మే 30, 2023న అమెరికాలో పర్యటించారు.

# జగన్ నన్ను రాజ్యసభకు పంపించారు... తప్పుడు ప్రచారం బాధ కలిగిస్తోంది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు ఆ పార్టీని వీడుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై ఆయన స్పందించారు. తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను దళితుడిని కాబట్టే తనపై ఇలా ప్రచారం చేస్తున్నారని అన్నారు. తనపై తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని చెప్పారు. పార్టీ మారుతానంటూ జరుగుతున్న ప్రచారం ఎంతో బాధిస్తోందని తెలిపారు. వైఎస్ కుటుంబంతో తనకు వ్యక్తిగతంగా ఎంతో అనుబంధం ఉందని బాబూరావు చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి తనకు ఎమ్మెల్యే పదవి ఇస్తే... జగన్ తనను రాజ్యసభకు పంపించారని అన్నారు. వైఎస్ మరణించిన తర్వాత తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని... జగన్ పట్ల తాను ఎంతో నిబద్ధతతో ఉంటానని చెప్పారు. నీతి, నిజాయతి కలిగిన వ్యక్తిత్వం తనదని అన్నారు. పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదని... వైసీపీలోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోతే చంద్రబాబుకు వ్యతిరేకంగా తాను ప్రచారం చేస్తానని తెలిపారు.

# హైడ్రా ఎఫెక్ట్.. ఆరుగురు అధికారులపై కేసులు నమోదు




హైడ్రా అన్నంత పని చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో సక్సెస్ అయ్యింది. ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు పర్మిషన్ ఇచ్చిన ఆఫీసర్లపై యాక్షన్ తీసుకోవాలని హైడ్రా ఇటీవల సైబరామిషనర్ కు సిఫారసు చేసింది. హైడ్రా సిఫారసు మేరకు ఆరుగురు అధికారులపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మేడ్చల్ మల్కాజిగిరి ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్, హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజ్ కుమార్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుదామ్ష్ పై పోలీసులు కేసు ఫైల్ చేశారు.

ఎకానమిక్ అఫెన్స్ కింద ఈ ఆరుగురి అధికారులపై కేసు నమోదైంది. అధికారులపై కేసులు నమోదు కావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజా పరిణామంతో ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చిన మరికొందరు అధికారుల్లో దడ మొదలైంది. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాళాలు పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైడ్రా అనే ఒక కొత్త వ్యవస్థను తీసుకొచ్చింది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేసుకుంటూ వెళ్తోన్న హైడ్రా.. అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేలమట్టం చేస్తోంది.

అయితే, కూల్చివేతల సమయంలో హైడ్రా అధికారులు, సిబ్బందికి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు పర్మిషన్ ఇవ్వడంతోనే తాము కట్టడాలు నిర్మించారని.. ఇప్పుడు మీరు ఎలా కూల్చివేస్తారని నిర్మాణదారులు అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. దీనిపై ఫోకస్ పెట్టిన హైడ్రా.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ అని తెలిసి కూడా కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పింది. చెప్పినట్లుగానే తాజాగా ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేయించింది.

# నా జోలికొస్తే ఏ సీఎంనూ వదల.. జైల్లో వేయిస్తా

- మొదటి పేజీ తరువాయి

పశువులు అమ్ముడుపోయినట్టు ఎమ్మెల్యేలు అమ్ముడుపోతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోరని విమర్శించారు. కేసీఆర్ పార్టీకి ఓనర్.. రేవంత్ రెడ్డి పార్టీలో వర్కర్ అని చెప్పారు. రేవంత్ రెడ్డి అమెరికాకు వెళ్తే అక్కడ ఎవరు గుర్తుపట్టలేదన్నారు.

కర్ణాటకలో ఫ్రీ బస్సులో ఎలాంటి రూల్స్ లేవు కానీ తెలంగాణలో రూల్స్ పెట్టారని విమర్శించారు కేఏపాల్. సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకు తెలంగాణ అమరవీరుల విగ్రహాలు.. స్వర్గీయ ప్రధాన మంత్రుల విగ్రహాలు పెట్టొచ్చు కదా అని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు కేఏ పాల్.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలెర్ట్ మెసేజ్‌లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు బయటకు రాకుండా ఉండటమే మంచిదని పేర్కొన్నారు. కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు సహాయక చర్యలకు తమ పూర్తి సహకారం అందించాలని సూచించారు. విపత్తుల కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

# భారీ వర్షాలు... స్కూళ్లకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి

జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరదలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశాలున్నాయని హెచ్చరించారు.

ప్రజలను అప్రమత్తం చేసేందుకు కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు లోతట్టు, వరద ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద ఒక అధికారితో పర్యవేక్షించాలన్నారు. మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా చూడాలని సూచన చేశారు. మ్యాన్ హోళ్లు తెరవకుండా చూడాలన్నారు.

# స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్

## -నేడు అయిన వర్ధంతి



స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడుగా భావిస్తారు.అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడంతో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు.ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది.మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు.

బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు. మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)" అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3–దే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు."" 1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు – అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చునే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్ను స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటెగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించాడు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వమో, అధిక ప్రాధాన్యమంటే ఎంత ప్రాధాన్యమో, అసలు అది ఎప్పుడిస్తారో ఏదీ స్పష్టంగా లేదు. కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది. అలా ఇద్దరు నాయకులదీ చెరొకదారీ కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడిపోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. 1920 ఆగస్టు 1వ తేదీన బొంబాయిలో 64 ఏళ్ల వయసులో బాలగంగాధర్ తిలక్ స్వర్గస్తులయ్యారు.

# అమ్మో... జగనన్న కాలనీలు...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, ఆగస్టు 31:** శ్రీకాకుళం జిల్లాలో సగానికిపైగా జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేక ఖాళీగా ఉండిపోయాయి. ఊరికి దూరంగా కట్టిన ఈ ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. 'నవ రత్నాలు–అందరికీ ఇళ్లు' పేరుతో వైఎస్ఆర్ జగనన్న ఇళ్ల పథకానికి 2021లో శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. రెండు దశల్లో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లులేని పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైనవారిని గుర్తించి జాబితాలు రూపొందించారు. ఆ మేరకు ఎక్కడ ఎంత మందికి ఇళ్లు ఇవ్వాలో గుర్తించి ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి లే అవుట్లు అభివృద్ధి చేశారు. పట్టణ, నగర ప్రాంతాల లబ్ధిదారు లకు ఒకటింపావు సెంటు, గ్రామీణ లబ్ధిదారులకు సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లే అవుట్లు వేశారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వ సబ్సిడీ రూ.1.80 లక్షలు ఇవ్వగా, నిర్మాణానికి అయ్యే మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. ఆ మేరకు కేటాయించిన ప్లాట్లలో లబ్దిదారులను పెట్టి జియోట్యాగ్ కూడా చేయించి, దస్తావేజులు కూడా ఇచ్చారు. లబ్ధిదారుడి వెసులుబాటును బట్టి ప్రభుత్వమే నిర్మించిఇవ్వడం లేదా లబ్ధి దారులే సొంతంగా నిర్మించుకునే అవకాశంఇచ్చింది. ఆ మేరకు శ్రీకాకుళం జిల్లాలో 790 లే అవుట్లలో 33,285 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 708 లే అవుట్లలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిలోనూ చాలావరకు అసంపూర్తిగానే ఉన్నాయి. 8846 ఇళ్లు మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయిజగనన్న కాలనీల్లో చాలా వాటిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనా పూర్తి అయిన వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పిం చకపోవడం వల్ల లబ్ధిదారులుఆసక్తి చూపడంలేదు. జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టల సమీపంలో లే అవుట్లు వేయడం వల్ల తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలన్నింటినీ కొత్తగా కల్పించాల్సిన పరిస్థితి. కానీ అధికారులు ఆ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా కాలనీల్లో చిన్నపాటి వర్షా లకే నీటితో నిండిపోయి, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఎక్కడో దూరప్రాంతాల నుంచి విద్యుత్ లైన్లు పొడిగించి కాలనీలకు కరెంటు ఇవ్వడం అనేక సమస్యలతో కూడుకున్నది కావడంతో చాలా కాలనీల్లో మెయిన్ లైన్లు వేయడంలోనే జాప్యం జరుగుతోంది. అవి పూర్తి అయితే తప్ప ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే అవ కాశం ఉండదు. అలాగే రోడ్లు, కాలువల నిర్మా ణాలు నత్తనడకన సాగుతున్నాయి.లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో 114 ఇళ్లతో కాలనీ ఏర్పాటు చేయగా ఇప్పటికీ అక్కడ 40 ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. వర్షం పడితే కాలనీ చెరువులా మారిపోతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో పంట పొలాలకు వెళ్లే గోర్జి మార్గంలో ఆక్రమణలు తొలగించి లే అవుట్ వేశారు. అక్కడ 55 మందికి ఇళు ్ల మంజూరు కాగా 45 మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. అయితే రహదారిని అభివృద్ధి చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు పడినప్పుడు నానా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలసలో 200 ఇళ్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 15 కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి కూడా కాలువలు, రోడ్లు లేవు. శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలస జగనన్న కాలనీలో 1780 మందికి ఇళ్లు కేటాయించగా కేవలం వంద కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. మరో వంద కుటుంబాలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశా లకు సిద్ధమైనా వర్షాలకు కాలనీ అంతా జలమయం కావడంతో వెనుకంజ వేశారు.దూరాభారంతో అమ్మకాలులబ్ధిదారులను మరో కీలక సమస్య ఇబ్బందిపెడుతోంది. జిల్లాలోని మెజారిటీ కాలనీలను కొండలు, గుట్టలు, లోతట్టు ప్రాంతాల్లో కాలనీ లేఅవుట్లు వేశారు. దాదాపు అవన్నీ జనావాసాలకు,ఊళ్లకు దూరంగా ఉన్నాయి. అదే సమయంలోఇళ్లు మంజూరైన వారిలో అధికశాతం పేదవర్గాలకు చెందినవారే. ఊళ్లలో చిన్నాచితకాపనులు చేసుకుని పొట్టపోసుకునేవారే. ఇప్పుడువారందరూ ఊరికి దూరంగా ప్రభుత్వం ఇచ్చినఇళ్లలోకి వెళితే ఉపాధి కోల్పోయే ప్రమాదముంది.ఉపాధి కోసం రోజూ ఆ కాలనీల నుంచి ఊళ్ల లోకి రావాలంటే దూరాభారం, ఖర్చులతోకూడుకున్నది కావడంతో ఉపాధి వదులుకుని ఆఇళ్లలో చేరేందుకు చాలామంది లబ్ధిదారులు ఇష్టపడటం లేదు. అదే సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించి యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరిపోవడంలేదు. అలాగే సబ్సిడీ పోనుమిగతా మొత్తాన్ని నెలవారీ వాయిదాల్లో చెల్లించడం కూడా భారమేనని లబ్ధిదారులు భావిస్తున్నారు. చాలామంది జగనన్న ఇళ్లను అమ్మేసుకుంటున్నారు. సగం నిర్మించి వదిలేసినఇళ్లను, తమకు కేటాయించిన స్థలాలను బేరం పెట్టి అమ్మేస్తున్నారు. శ్రీకాకుళం నగరానికి సమీపంలోఉన్న ఎచ్చర్ల మండలం కుశాలపురం పారిశ్రామికవాడ వెనుక 80 మంది లబ్ధిదారులకు ఇళ్లుమంజూరు చేయగా అక్కడ చాలామంది మధ్యవర్తుల ద్వారా వాటిని విక్రయించేస్తున్నారు. కాగాఅర్హతలు లేకపోయినా పరపతితో, బోగస్ పత్రాలతో ఇళ్లు పొందినవారిలో ఎక్కువమంది వాటిని అమ్మేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది .కుశాలపురంలోనే కాకుండా జిల్లాలోని దాదాపుఅన్ని కాలనీల్లోనూ విక్రయాలు కొనసాగుతున్నాయి. దళారులు ఇదే పనిలో నిమగ్నమైకమిషన్ల రూపంలో పెద్ద ఎత్తున సంపాదించుకుంటున్నారు. ఎన్నికల్లో వైకాపా ఓడిపోయి ఎన్డీయేకూటమి ప్రభుత్వంలోకి రావడంతో అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీల పరిస్థితి డోలాయమానంలో పడింది. లబ్ధిదారులు ఇళ్లు అమ్మేసుకుంటున్నారన్న ఫిర్యాదులు సైతం ప్రభుత్వానికిఅందుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వంజగనన్న కాలనీల విషయంలో ఎలాంటి నిర్ణయంతీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# ట్రిబుల్ ఐటీలో మారని పరిస్థితులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 31 :** నూజివీడు ట్రిబుల్ ఐటీలో ఏం జరుగుతోందో ఏమీ అంతుబట్టడం లేదు. ఇప్పటికే 800 మంది విద్యార్థులు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిపాలైనా పరిస్థితులు మాత్రం అదుపులోకి రావడంలో లేదు. కాలేజీ యాజమాన్యం తీరులో ఏమార్పు కనిపించడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తీవ్రమైనం జ్వరం, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి,తలనొప్పితో కళ్లు తిరిగి పడిపోతున్నారు. వారి ఆరోగ్యం కుదుట పడటం లేదు సరికదా, పౌష్టికాహారం అందించాల్సిన సమయంలోనూ విద్యార్థులకు పురుగులన్నం నీళ్ల చారు పోస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలేజీలో సాక్షాత్తూ మంత్రి పర్యటించినా, నారా లోకేశ్ అధికారులను ఆదేశించినా పరిస్థితుతులు మెరుగుకాకపోవడం రాష్ట్రాన్నే విస్మయానికి గురిచేస్తోంది. ఫుడ్ పాయిజన్ కారణంగా నూజివీడ్ ట్రిబుల్ ఐటీ చదువుకుంటున్న విద్యార్థులు వాంతులు,విరేచనాలు, తలనొప్పి, కడుపునొప్పితో బాధపడుతూ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోతున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు రాష్ట్రవ్యాప్తంగా వైరల్‌గా మారుతున్నాయి. అయినా ప్రభుత్వంలో కానీ, కాలేజీ యాజమాన్యంలోనూ మార్పు కనిపించడం లేదు. ఈనెల 23 నుంచి అనారోగ్య పరిస్థితులు




మొదలుకాగా, ఇప్పటివరకు 1,194 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలయ్యారు. మంత్రి కొలుసు పార్థసారథి ట్రిపుల్ ఐటీలో పర్యటించి కాలేజీ పరిసరాలు, మెస్ లను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో మెస్ నిర్వాహకులతో సమావేశమయ్యారు. కాలేజీ, మెస్ నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మంత్రి వెళ్లగానే పరిస్థితి మళ్లీ మామూలైంది. భోజనంలో ఏమాత్రం నాణ్యత కనిపించడం లేదు. ఉదయం కూడా అల్పాహారంలో పాడైన గుడ్లు, రుచీ పచీ లేని ఉప్మా పెట్టారు. మధ్యాహ్నం భోజనానికి మాడిపోయిన బెండకాయ కూర, నీళ్ల పెరుగే గతి. ఆఖరుకి అన్నంలోనూ నాణ్యత కరువే. తినే అన్నంలో పురుగులు కనిపించడం చూస్తుంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తెలుస్తోంది. ట్రిపుల్ ఐటీలో ఆసుపత్రుల్లోనూ అరకొర సౌకర్యాలే ఉన్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల సంఖ్యను తక్కువగా చూపేందుకు ఓపీలు కూడా రాయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్య పరిస్థితి విషమించినా మందులిచ్చి పంపేస్తున్నారు తప్పించి ఇన్ పేషెంట్లుగా జాయిన్ చేసుకోవడం లేదు. పరిస్థితి ఎంత ఘోరంగా ఉందంటే ఆసుపత్రిలో కనీసం ఓఆర్ఎస్ కూడా లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తెప్పించారు. ఆసుపత్రిలో 20 పడకలు మాత్రమే ఉన్నాయి. కానీ బాధితుల సంఖ్య మాత్రం వెయ్యి దాటిపోయింది.

## ముగ్గురు ఎంపీలు క్లారిటీ ఇచ్చేశారు...



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 31:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి నడుస్తోంది. ఇద్దరు రాజ్యసభ ఎంపీలు పార్టీతో పాటు రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. దీంతో వారి బలం 9కి పడిపోయిదంది. ఈ తొమ్మిది మందిలోనూ ఆరేడుగురు పార్టీ మారిపోతారని విస్తృత ప్రచారం జుగుతోంది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ముగ్గురు ఎంపీలు ప్రకటనలు విడుదల చేశారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారబోమని ప్రకటించారు. వారు ముగ్గురు ఎవరంటే విజయసాయిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆర్ . కృష్ణయ్య. వైసీపీకి రాజీనామా చేయబోయే ఎంపీల్లో పిల్లి సుభాష్ చంద్రబోస్ పేరు కూడా జోరుగా వినిపించింది. ఆయన వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తామెవరం వైసీపీని వీడేది లేదని స్పష్టం చేశారు. తమకు జగన్ ఎలాంటి అన్యాయం చేయలేదన్నారు. తాను రాజీనామా చేసినా సీటు మళ్లీ వైసీపీకి రాదని అలాంటప్పుడు రాజీనామా చేయడం కూడా ద్రోహమేనన్నారు. వైసీపీకి తాము ద్రోహం చేయబోవడం లేదన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పిల్లి సుభాష్ తో పాటు మోపిదేవి వెంకటరమమలు వారి వారి నియోజకవర్గాల్లో ఓడిపోయినప్పుడు జగన్ మంత్రి పదవులు ఇచ్చారు. అయితే కొద్ది రోజులకే శాసనమండలిని రద్దు చేస్తున్నామని చెప్పి వారితో రాజీనామాలు చేయించి రాజ్యసభ పదవులు ఇచ్చారు. అటు మండలిని రద్దు చేయలేదు.. వీరు రాజీనామా చేసిన ఎమ్మెల్సీ సీట్లు వేరే వారికి ఇచ్చారు. ఇటీవల రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తన కుమారుడికి టిక్కెట్ కోసం పిల్లి సుభాష్ పట్టు బట్టి సాధించుకున్నారు. అయితే ఆయన విజయ సాధించలేదు.

తెలంగాణకు చెందిన ఆర్. కృష్ణయ్య కూడా వైసీపీని వీడే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఆయనకు కూడా వైసీపీ రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చింది. ఏపీకి ఎన్నికల సమయంలో ఆయన ప్రచారం చేశారు. అయితే వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనరు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఆయన కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి.. టీడీపీ లేదా బీజేపీలో చేరుతారన్న ప్రచారం ఊపందుకుంది. గతంలో ఆర్.కృష్ణయ్య టీడీపీలోనే ఉండేవారు. ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యేగా పని చేశారు. తర్వాత వైసీపీలో చేరారు. అయితే తన గురించి తెలిసిన వారెవరూ పార్ట మారుతారని చెప్పరని ఆయన అంటున్నారు. విజయసాయిరెడ్డి కూడా తాను పార్టీ మారడం లేదని సోషల్ మీడియాలో ప్రకటించారు. నిజానికి విజయసాయిరెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరగలేదు. కానీ ఆయన వివరణ ఇచ్చారు. మరో వైపు ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో పాటు మరికొంత మంది పార్టీ మారుతారన్న ప్రచారం ఊపందుకుంది. వారితో కూడా వివరణ ప్రకటనలు ఇప్పించాలని వైసీపీ నేతలు భావిస్తున్నారు.


## గల్లా, నాగబాబులకు రాజ్యసభ పదవులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 31:** వైసీపీతో పాటు పదవులకు రాజీనామా చేశారు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు . త్వరలో వారు టిడిపిలో చేరనున్నారు. అయితే టిడిపి వారికి రాజ్యసభ పదవులు ఇస్తుందా?లేక వేరే హామీ ఉందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే వీలున్నంతవరకు కొత్తవారిని రాజ్యసభకు ఎంపిక చేస్తుందన్నది ఒక ప్రచారం ఉంది. బీదా మస్తాన్ రావు సుదీర్ఘకాలం టిడిపిలోనే కొనసాగారు. ఆయన టిడిపి మనిషే. కానీ వైసీపీ బలవంతంగా లాక్కుంది. రాజ్యసభ పదవి ఆఫర్ చేసింది. దీంతో పార్టీ మారాల్సిన అనివార్య పరిస్థితి ఎదురైంది. అయితే ఇప్పుడు బీదా మస్తాన్ రావు రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చే పరిస్థితి ఉంది. మరోవైపు మోపిదేవి వెంకటరమణకు సైతం ఎమ్మెల్సీ ఆఫర్ ఉన్నట్లు సమాచారం. ఆయన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇవ్వడంతోనే టిడిపి వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరి స్థానంలో ఎవరిని నియమిస్తారు అన్నది ఇప్పుడు ప్రధానంగా చర్చ నడుస్తోంది.టిడిపిలో రాజ్యసభ పదవుల ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా మంది పోటీ చేయలేదు. కొందరు సీనియర్లకు సీట్లు దక్కలేదు. అటువంటి వారంతా పెద్దల సభలో పదవులు కోరుకుంటున్నారు. అయితే ఈసారి మాత్రం గల్లా జయదేవ్ కి చంద్రబాబు రాజ్యసభ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. గత రెండుసార్లు గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు జయదేవ్. కానీ ఎన్నికలకు ముందు అనూహ్యంగా పోటీ నుంచి తప్పుకున్నారు. అందుకే ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. మంచి వాగ్ధాటి, జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు ఉన్న జయదేవ్ అయితే బాగుంటుందన్న అభిప్రాయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక మరో రాజ్యసభ సీటును మెగా బ్రదర్ నాగబాబుకి ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఎన్నికల్లో జనసేనతో పాటు కూటమి గెలుపునకు నాగబాబు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సొంతం చేసుకున్నారు. ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తానని భావించారు. పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి కేటాయించడంతో సీఎం రమేష్ పోటీ చేశారు. పొత్తు ధర్మం కోసం ఆ సీటును త్యాగం చేశారు నాగబాబు. అప్పట్లోనే రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం నడిచింది. మధ్యలో టీటీడీ చైర్మన్ పోస్ట్ తో పాటుకార్పొరేషన్ పదవి ఆఫర్ చేసినా నాగబాబు తిరస్కరించారు. రాజ్యసభ పదవి కోసమే ఆయన నామినేటెడ్ పదవులను తిరస్కరించినట్లు తెలుస్తోంది.నాగబాబుకు రాజ్యసభ పదవితో పాటు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. ఈ మేరకు చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. అందుకే టీటీడీ అధ్యక్ష పదవి ఇస్తామని చెప్పినా నాగబాబు పెద్దగా ఆసక్తి చూపలేదు. అదే జరిగితే మెగా అభిమానులకు పండగే. మరోవైపుఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా గల్లా జయదేవ్ ను ఎంపిక చేస్తారని తొలుత ప్రచారం జరిగింది. కానీ ఎంపీగా ఉండేందుకే జయదేవ్ ఇష్టపడుతున్నారు. మొత్తానికి అయితే ఇద్దరు రాజ్యసభ సభ్యులు రాజీనామా నేపథ్యంలో నాగబాబు, జయదేవ్ పెద్దల సభలో అడుగు పెట్టడం ఖాయమని తెలుస్తోంది.

## ఆంధ్రా-ఒరిస్సా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

### అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ముమ్మర తనిఖీలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పాతపట్నం, ఆగస్టు31 :** పాతపట్నం సీఐ ఎన్.సాయి, ఎస్సై బి. లావణ్య తన సిబ్బందితో కలసి ఆంధ్రా – ఒరిస్సా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలుతనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా ఎవరైనా గంజాయి, మద్యం,నాటుసారా, గుట్కా వంటివి అక్రమంగా రవాణా చేసిన యడల అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని సీఐ సాయి మీడియాకి తెలిపారు. పలు ద్విచక్ర వాహనాదారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఎస్సై లావణ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత క్రికెటర్ తడాఖా.. 6 బంతుల్లో 6 సిక్సర్లు



6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టడం అంటే అంత సామాన్యమైన విషయం కాదు. దిగ్గజ క్రికెటర్లు.. స్టార్ క్రికెటర్లకు సైతం ఈ రికార్డ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. కానీ ఇంకా క్రికెట్ ఓనమాలు నేర్చుకుంటున్న ప్రియాంష్ ఆర్య అలవోకగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదేశాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఈ యువ క్రికెటర్ ఈ ఘనతను సాధించాడు. దీంతో భారత క్రికెట్ లో యువరాజ్ సింగ్ తర్వాత ఆరు బంతులకు ఆరు సిక్సర్ల కొట్టిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా శుక్రవారం (ఆగస్టు 30) రాత్రి సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్, నార్త్ ఢిల్లీ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ లీగ్ లో సూపర్‌స్టార్జ్ తరపున ఆడుతున్న ప్రియాంష్.. స్పిన్నర్ మనన్ భరద్వాజ్ బౌలింగ్ లో ఈ ఫీట్ సాధించాడు. తొలి బంతిని లాంగాఫ్ దిశగా సిక్సర్ గా మలిచిన అతను.. ఆ తర్వాత వరుసగా మూడు సిక్సర్లు లాంగన్ దిశగా బాదేశాడు. ఐదో బంతిని స్ట్రైట్ సిక్సర్ గా.. చివరి బంతిని లాంగాఫ్ దిశగా ఆడాడు.

ఈ మ్యాచ్ లో మొత్తం 39 బంతుల్లోనే సెంచరీ చేసుకున్న ప్రియాంష్.. 50 బంతుల్లో 120 పరుగులు చేసి ఔటయ్యాడు. అతనితో పాటు ఆయుష్ బదోని (165) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఢిల్లీ సూపర్‌స్టార్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి ఏకంగా 308 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ తో ప్రియాంష్ ఆర్యకు ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో భారీ ధర పలకడం ఖాయంగా కనిపిస్తుంది.

**భారత క్రికెటర్ తడాఖా.. 6 బంతుల్లో 6 సిక్సర్లు**

6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టడం అంటే అంత సామాన్యమైన విషయం కాదు. దిగ్గజ క్రికెటర్లు.. స్టార్ క్రికెటర్లకు సైతం ఈ రికార్డ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. కానీ ఇంకా క్రికెట్ ఓనమాలు నేర్చుకుంటున్న ప్రియాంష్ ఆర్య అలవోకగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదేశాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఈ యువ క్రికెటర్ ఈ ఘనతను సాధించాడు. దీంతో భారత క్రికెట్ లో యువరాజ్ సింగ్ తర్వాత ఆరు బంతులకు ఆరు సిక్సర్ల కొట్టిన ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.

ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా శుక్రవారం (ఆగస్టు 30) రాత్రి సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్, నార్త్ ఢిల్లీ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ లీగ్ లో సూపర్‌స్టార్జ్ తరపున ఆడుతున్న ప్రియాంష్.. స్పిన్నర్ మనన్ భరద్వాజ్ బౌలింగ్ లో ఈ ఫీట్ సాధించాడు. తొలి బంతిని లాంగాఫ్ దిశగా సిక్సర్ గా మలిచిన అతను.. ఆ తర్వాత వరుసగా మూడు సిక్సర్లు లాంగన్ దిశగా బాదేశాడు. ఐదో బంతిని స్ట్రైట్ సిక్సర్ గా.. చివరి బంతిని లాంగాఫ్ దిశగా ఆడాడు.

ఈ మ్యాచ్ లో మొత్తం 39 బంతుల్లోనే సెంచరీ చేసుకున్న ప్రియాంష్.. 50 బంతుల్లో 120 పరుగులు చేసి ఔటయ్యాడు. అతనితో పాటు ఆయుష్ బదోని (165) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో ఢిల్లీ సూపర్‌స్టార్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి ఏకంగా 308 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్ తో ప్రియాంష్ ఆర్యకు ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో భారీ ధర పలకడం ఖాయంగా కనిపిస్తుంది.

# 19 సిక్సర్లతో సునామీ.. గేల్ ఆల్‌టైం రికార్డ్ బ్రేక్ చేసిన భారత క్రికెటర్

ఆయుష్ బదోనీ క్రికెట్ లవర్స్ కు ఈ పేరు సుపరిచితమే. ఐపీఎల్ లో లక్నో సూపర్ జయింట్స్ తరపున కూని కీలక ఇన్నింగ్స్ లు ఆడాడు. సన్నగా ఉంటాడు.. సింగిల్స్ తీస్తాడు అనే పేరుంది. నిలకడగా ఆడినా వేగంగా ఆడలేడనే విమర్శ ఉంది. అయితే ఇప్పుడు అదే బ్యాటర్ సిక్సర్ల వర్షం కురిపించాడు. ఏకంగా 19 సిక్సర్లతో టీ20 క్రికెట్ లో సరికొత్త రికార్డ్ నెలకొల్పాడు.

ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా శుక్రవారం (ఆగస్టు 30) రాత్రి సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్, నార్త్ ఢిల్లీ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ లీగ్ లో సూపర్‌స్టార్జ్ తరపున ఆడుతున్న బదోనీ విధ్వంసం ఓ రేంజ్ లో సాగింది. కొడితే బౌండరీ పక్కా అన్నట్టుగా అతని విధ్వంసం సాగింది. 55 బంతుల్లోనే 165 పరుగులు చేసాడంటే అతని విధ్వంసం ఏ రేంజ్ లో సాగిందో అర్ధం చేసుకోవచ్చు. అతని ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు.. 19 సిక్సర్లున్నాయి. ఈ ఇన్నింగ్స్ తో టీ20 క్రికెట్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్ గా బదోని రికార్డ్ సృష్టించాడు.

టీ20 గేల్ ఇప్పటివరకు 18 సిక్సర్లు కొట్టగా.. 19 సిక్సర్లతో బదోని ఈ రికార్డ్ బ్రేక్ చేసాడు. టీ20ల్లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా మరో రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఫిబ్రవరి 2019లో సిక్కింపై శ్రేయాస్ అయ్యర్ 55 బంతుల్లో 147 పరుగుల రికార్డ్ నేటితో బ్రేక్ అయింది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఈ సీజన్ లో బదోని ఏడు ఇన్నింగ్స్‌లలో 212.21 స్ట్రైక్ రేట్‌తో 452 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు అర్ధసెంచరీలు, ఒక సెంచరీ ఉంది.



# పారాలింపిక్స్.. బ్యాడ్మింటన్‌లో భారత్‌కు పతకం ఖాయం



పారాలింపిక్స్ 2024లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లు అదరగొట్టారు. సుహాస్ యతిరాజ్, సుకాంత్ కదమ్ ఇద్దరూ ఎస్ఎల్ 4 విభాగంలో సెమీ ఫైనల్ కు చేరుకొని దేశానికి పతకం ఖాయం చేశారు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4 విభాగంలో ఇద్దరు షట్లర్లు సెమీస్ లో పోటీ పడనున్నారు. గెలిచిన వారు ఫైనల్ కు వెళ్తారు. దీంతో స్వర్ణం కానీ రజతం కానీ భారత్ కు ఖయాం. సెమీస్ లో ఓడిపోయిన ఆటగాడు మూడో స్థానం కోసం కాంస్య పతక పోరుకు సిద్ధమవుతాడు. దీని ప్రకారం భారత్ కు రెండు పతకాలు కూడా రావొచ్చు.

సుకాంత్ థాయ్‌లాండ్‌కు ప్లేయర్ సిరిపోంగ్ టీమ్‌ర్రోమ్‌ను ఓడించి గ్రూప్ బి లో చివరి నాలుగు స్థానాల్లో నిలిచాడు. అంతకుముందు తన మొదటి గ్రూప్ మ్యాచ్‌లో మలేషియాకు చెందిన అమీన్ ఎమ్‌హెచ్‌డి బుర్హానుద్దీన్‌ను ఓడించాడు. టాప్-సీడ్ సుహాస్ తన గ్రూప్-ఎలో ఇండోనేషియాకు చెందిన హిక్మత్ రామ్దిని, కొరియాకు చెందిన క్యుంగ్ షిన్‌లను ఓడించి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకున్నాడు. రెండు సెమీ-ఫైనల్ మ్యాచ్ లు సెప్టెంబర్ 1 (ఆదివారం)న జరుగుతాయి.

పారాలింపిక్స్ 2024లో భారత్ ఇప్పటివరకు నాలుగు పతకాలను గెలుచుకుంది. వాటిలో మూడు షూటింగ్‌లో వచ్చాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్‌హెచ్ 1లో అవని లేఖరా స్వర్ణం.. మోనా అగర్వాల్ కాంస్యం గెలుచుకుంది. మెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్ 1 ఈవెంట్‌లో మనీష్ నర్వాల్ రజతం సాధించారు. ప్రీతి పాల్ 100 మీటర్ల %u%35 విభాగంలో కాంస్యం సాధించి పారాలింపిక్స్‌లో భారత్‌కు తొలి ట్రాక్ పతకాన్ని అందించింది.

# జ్యోతి రాయ్ గ్లామర్ బ్లాస్ట్.. అలా చూస్తూ!

గాబ్రియెల్లా డిమెట్రియాడ్స్: తెలుపు రంగులో అద్భుతమైనది!



ఎల్లి అవ్రామ్ యొక్క పూజ్యమైన లావెండర్ దుస్తుల ఫోటోలు





కన్నడ బ్యూటీ జ్యోతి రాయ్.. ఒకే ఒక్క సీరియల్ తో రెండు తెలుగు రాష్ట్రాల్లో సూపర్ క్రేజ్ దక్కించుకుంది. మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గుప్పెడంత మనసు సీరియల్ లో రిషి, వసుధార ఎంత ఫేమస్ అయ్యారో.. ఆమె పోషించిన జగతి పాత్ర కూడా అంతే ఫేమస్ అయ్యింది. చీరకట్టుతో అమ్మ పాత్రలో, టీచర్ పాత్రలో ఎంతో పద్ధతిగా కనిపించింది. తన యాక్టింగ్ తో అందరి దృష్టిని ఆకర్షించింది.

అయితే సినిమాలు, వెబ్ సిరీసులతో ఫుల్ బిజీ అవడంతో ఆ సీరియల్ నుంచి తప్పుకుంది జ్యోతి రాయ్. ఆమె పాత్రను రీప్లేస్ చేయడం ఇష్టం లేని మేకర్స్.. ఆ క్యారెక్టర్ ను చంపేసి ఆమె స్నేహితురాలి పాత్ర అంటూ అనుపమ అనే మరో క్యారెక్టర్ ను క్రియేట్ చేశారు. జ్యోతి రాయ్ లాగా ఆ రోల్ కు ఇంకెవరూ సెట్ కారని అలా చేసినట్లు టాక్. ఇటీవల ఓ యంగ్ డైరెక్టర్ ను రెండో పెళ్లి చేసుకుని కొత్త లైఫ్ స్టార్ట్ చేసింది జ్యోతి రాయ్.

ఇక గత కొన్ని రోజుల నుంచి జ్యోతి రాయ్ సోషల్ మీడియాను ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. నెట్టింట హీట్ పుట్టించే ఫోటో షూట్స్ తో కుర్రకారును మైమరిపిస్తుంటోంది. తన అందాల ప్రదర్శనతో నెటిజన్లను నిద్ర పట్టకుండా చేస్తుంటోంది. పొట్టి బట్టలు, ట్రెండీ ఔట్ ఫిట్స్ లో వయ్యారాలు ఒలకబోస్తుంటోంది. తన గ్లామర్ షోతో నెటిజన్లను ఫిదా చేస్తుంటోంది. ఇటీవల కొత్త ఫొటోస్ ను ఇన్ స్టాలో షేర్ చేసింది జ్యోతి రాయ్.

పొట్టి నిక్కరు, చిన్న టాప్ వేసుకున్న జ్యోతి రాయ్.. సోఫాలో కూర్చుని అందాలు ఆరబోసింది. బ్యాక్ గ్రౌండ్ లో ట్రెండీ మ్యూజిక్ పెట్టింది. తన చూపులతోనే మాయ చేస్తోంది. అదిరిపోయే పోజు ఇచ్చి సెగలు పుట్టిస్తోంది. ప్రస్తుతం వైరల్ గా ఆమె ఫోటోలను చూసి నెటిజన్లు చూపు తిప్పుకోలేకపోతున్నామని కామెంట్లు పెడుతున్నారు. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అంటూ సందడి చేస్తూ లైకుల వర్షం కురిపిస్తున్నారు.

మాట రాని మౌనమిది, శుక్ర సినిమాల డైరెక్టర్ సుకు పుర్వాజ్ ను జ్యోతి రాయ్ రెండో పెళ్లి చేసుకుంది. ఏ మాస్టర్ పీస్ సినిమాను పూర్వాజ్ తెరకెక్కించగా.. జ్యోతి రాయ్ నటించింది. మూవీ టైమ్ లో ప్రేమలో పడి ఆయనను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత అమ్మడు నెట్టింట మరింత యాక్టివ్ గా ఉంటోంది. తన లుక్స్ తో కన్నడ ఇండస్ట్రీకి చెందిన మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. మరి ఈ బ్యూటీ కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com